


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 9 । ఏప్రిల్ । 2024 । పేజీలు : 8

## తెలుగు సంవత్సరానికి సర్వం సిద్ధం

### ఉమ్మడి జిల్లాలో పండుగ శోభ

### పంచాంగ శ్రవణానికి ఏర్పాట్లు... నేడు ఉగాది

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్08, మేజర్ న్యూస్ : తెలుగు పండుగలలో తొలి పండుగ ఉగాది. తెలుగు నూతన సంవత్సరం నేటి నుంచి ప్రారంభం కాబోతుంది. కొత్త ఏడాది లో రాశి ఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసు కుంటూ పిల్ల , పాపలతో మిగతా 2లో..













## కడియం కావ్యకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

శాయంపేట, ఏప్రిల్08, సూర్య న్యూస్ : వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు సోమవారం కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శాయంపేట మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన విస్తృత స్థాయి సమావేశానికి విచ్చేసిన కడి యం కావ్యకు మాందారి పేట స్టేజి వద్ద మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్‌రెడ్డి సామల మధుసూదన్, మాజీ ఎంపిటిసి కొముల భాస్కర్ , మారెపల్లి కట్టయ్య, రాజుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



పరకాల, ఏప్రిల్0 8, సూర్య న్యూస్: నాగార్జున మిల్క్ పార్లర్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. సోమవారం పరకాల పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే తో పాటు నాగార్జున డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు ,మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి , డైరీ సీ.ఈ.వో కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి పార్లర్ యజమాని బొమ్మ అశోక్ దంపతులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ బాధ్యతతో పాటు జర్నలిస్టుల వ్యక్తి గత భవిష్యత్తు కోసం ఇలాం టి వ్యాపారాలతో జర్నలిస్టులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు.ఎలాంటి జీత భత్యాలు లేకుండా సమాజ భాధ్యత కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. డైరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ మాట్లాడుతూ....పరకాలలో నాగార్జున మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి రావడం చాలా సంతోషకరమని అన్నారు ఈ సందర్భంగా సంస్థ ఎం.డి ప్రభాకర్ రావు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా నాణ్యతలో రాజీ పడకుండా నాగార్జున డైరీ పాల ఉత్పత్తులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు .డైరీ పరిసర ప్రాంత రైతుల నుండి స్వచ్ఛమైన పాలను సేకరించి అనుభవజ్ఞులు గల నిపుణులతో పాల ఉత్పత్తులను తయారు చేస్తున్నట్లు తెలిపారు . ప్రజలకు నాగార్జున డైరీ మిల్క్ అందుబాటులో ఉండే విధంగా పరకాలలో మెగా మిల్క్ పార్లర్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ సేల్స్ మేనేజర్ శివకుమార్, సంపత్ ఎగ్జిక్యూటివ్స్ వెంకటేష్ మల్లేష్ వేణుగోపాల్, తిరుపతిరావు, విజయ్, ఎంపీపీ తక్కళ్లపల్లి స్వర్ణలత, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, ఒంటెర్ సారయ్య, ఎకు రాజు, కోప్షన్ సభ్యుడు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పావుశెట్టి సుకన్య వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి మాజీ సర్పంచ్ నలబోలు కిష్టయ్య,దుభాసి వెంకటస్వామి, రౌమూర్థి , బి ఆర్ఎస్ నడికూడ మండల అధ్యక్షుడు దురిశెట్టి చందు,గంట సమ్మిరెడ్డి, రేవూరి సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు సంవత్సరానికి సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

సుఖ శాంతులతో ఉండేలా పంచాంగ శ్రవణాన్ని చేస్తారు. పాత సంవత్సరానికి ముగింపు పలికి నూతన సంవత్సరానికి ఉమ్మడి జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలకనున్నారు. శ్రీరామ కల్యాణ వేడుకలకు ముందుగా జరిగే నవరాత్రి ఉత్సవాలు కూడా ఉగాది నుంచే ప్రారంభించడం అనవాయితీగా వస్తుంది. ఈ క్రమంలో మంగళవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉగాది వేడుకలు ఘనంగా జరుపుకోనున్నారు.

### ఉమ్మడి జిల్లాలో సందడి....

ఉగాది వేడుకల ను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలో సందడి నెలకొంది. పండుగ కు కావాల్సిన మామిడి తోరణాలు, వేప పువ్వు, కొత్త కుండలు, బంతి పూలు, మామిడి కాయాలు, కొత్త చింత పండు, కొత్త బెల్లం తదితర సామాగ్రి కొనుగోలు చేయడం కనిపించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పట్టణాల్లో, పల్లెల్లో ఉగాది పండుగ సందడి నెలకొంది. నూతన వస్త్రాల కొనుగోలు దారులతో షాపులు, వంట సామాగ్రి కోసం కిరాణ షాపులు కిటకిటలాడాయి.

### పచ్చడి విశేషాలు...

ఉగాది నాడు పంచాంగ శ్రవణం తో పాటు పచ్చడికి విశేష ప్రాధాన్యత ఉంది. ఇది షడ్రుచుల సమ్మేళనం. జీవితంలో ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను ఒకేలా స్వీకరించాలన్న సత్యాన్ని పచ్చడి తెలియ చేస్తుంది. పచ్చడి కోసం చెరుకు, మామిడి కాయలు, వేప పువ్వు, చింత పండు, ఉప్పు , మిరపకాయలు, బెల్లం వాడుతారు. రుతు మార్పుల కారణంగా వచ్చే వాత, కాప, పిత్త దోషాలను హరించే ఓ ఔషదంగా ఉగాది నాడు పచ్చడి తినే ఆచారం ఆరంభమైంది. బెల్లంలోని తీపి సుఖానికి, లాభానికి , ప్రేమ కు, విజయానికి సంకేతం. వేప లో ని చేదు దు:ఖానికి , నష్టానికి, ద్వేషానికి సంకేతం. ఈ రెండు కలిపి తినడం అంటే సుఖ దు:ఖాలు , ప్రేమాను రాగాలు, విజయాలు చేకూరాలని చెప్పడమే..

### ఆలయాల్లో పంచాంగ శ్రవణం...

ఉగాది పండుగ ను పురస్కరించుకుని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాల్లో పంచాంగ శ్రవణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ముందుగా దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వ హించి అర్చకులు, పండితులు పంచాంగం చెబుతారు.

### వ్యవసాయ పనులకు శ్రీకారం...

ఉగాది పర్వదినాన్ని ప్రజలు కొత్త పనుల ప్రారంభానికి శుభ దినంగా భావిస్తారు. ప్రధానంగా రైతులంతా ఉగాది రోజునే ఖరీఫ్ పనులకు శ్రీకారం చుడతారు. వ్యవసాయం లో ప్రధాన పాత్ర పోషించే పశువులకు ముకుతాడు వేయడం , భూమి పూజ చేసి అరక దున్నుతారు. పొలం లోని శమీ వృక్షానికి , వ్యవసాయ పరికరాల కు, ఎద్దుల కు ప్రత్యేక పూజలు చేస్తారు. పెరుగన్నం నైవేద్యం గా సమర్పించి సూర్యోదయానికి ముందే ఈ తంతును ముగిస్తారు. ఆరక కట్టి ఐదు సార్లు దుక్కి దున్నుతారు.

# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలి



### నేను పార్టీ మారేది లేదు

### మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉంటా

### పార్టీకి నమ్మక ద్రోహం చేసి పార్టీలు మారిన వారితో నష్టం లేదు

### పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల, ఏప్రిల్ 08, సూర్య న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో పార్టీ అభ్యర్థిని ఎవరిని సూచించిన గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు , నాయకులు కృషి చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం హనుమ కొండ లోని వారి నివాసంలో సంగెం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు ,నాయకులందరూ ఐక్యతతో కృషి చేసి కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పనులు, సంక్షేమ పథకాలు , అభివృద్ధి , ప్రాజెక్ట్ లతో జరిగిన మేలు గురించి గడప గడపకూ వెళ్లి వివరించాలని సూచించారు.. పార్టీకి నమ్మకద్రోహం చేసి పార్టీలు మారిన వారితో నష్టం లేదన్నారు. మళ్లీ పార్టీలోకి వారు వస్తానన్న తీసుకునే ప్రసక్తే లేదన్నారు. నేను పార్టీ మారుతున్నానని కొంత మంది అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలను



ఎవరు నమ్మొద్దు అని చెప్పారు. పార్టీ మారేది లేదని స్పష్టం చేశారు. ఉద్యమ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ వెంటా ఉంటానని పేర్కొన్నారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ కు ప్రజల్లో ఆదరణ తగ్గి వ్యతిరేకత మొదలైందన్నారు.లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడానికి సిద్దం గా ఉన్నారని చెప్పారు. సమావేశంలో గూడు సుదర్శన్ రెడ్డి, పసునూరి సారంగపాణి, బక్క మల్లయ్య , సాగర్ రెడ్డి, దొనికేల మల్లయ్య, రాజు, దిలీప్ రావు తదితరులు పాల్గొన్నారు..

# సమాజంలో వయోవృద్ధులను చిన్నచూపు చూడకూడదు

## వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల కన్వీనర్ ఈగ సత్యనారాయణ

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సమాజంలో వయవృద్ధులను చిన్నచూపు చూడకూడదని వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల కన్వీనర్ ఈగ సత్యనారాయణ, చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ లు అన్నారు. సోమవారం చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో వయోవృద్ధుల సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వయోవృద్ధుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య, కబ్జాపురం దామోదర్, వినియోగదారుల ఉద్యమ జిల్లా నాయకులు తేరాల యుగంధర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వయోవృద్ధుల హక్కులు, వారి బాధ్యతలు, వయోవృద్ధుల చట్టం 2007 గురించి వివరించారు. వయోవృద్ధులకు ఎలాంటి






ఇబ్బందులు తలెత్తిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఒకవేళ పరిష్కారం కాని ఎడల చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి సంక్షేమ చట్టం 2007 ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ, కాసుల నరసింహ చారి, తాళ్లపల్లి కొమ్మాలు, ములుక సాంబయ్య, ఈగ విద్యాసాగర్, పత్తి సంజీవరెడ్డి, వరంగంటి మల్లయ్య, కల్వచర్ల సదానందం, కంది నారాయణరెడ్డి, మంచాల కొమ్మాలు, పరకాల కొమురయ్య, కేతిడి సమ్మిరెడ్డి, అడుప సత్తయ్య, యోగ ఆచార్యులు ములుక ఐలయ్య, సిద్ధ కుమారస్వామి, వరంగంటి కుమారస్వామి, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# కడియం కావ్యను ఎంపిగా గెలిపించుకుంటాం

## ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు



ఆత్మకూర్ ఏప్రిల్ 08, (సూర్య న్యూస్): సార్వత్రిక ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి , పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను ఆత్మకూరు మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకొని మాట్లాడారు. పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం తరపున ప్రచారం నిర్వహించి కడియం కావ్య ను పార్లమెంటుకు పంపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల కాంగ్రెస్ నాయకులు చిదురాల మధుకర్ రెడ్డి, రేపూరి జయపాల్ రెడ్డి, చిమ్మని దేవరాజు, అల్వాల రవి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నూతన మండల అధ్యక్షుడిగా బొల్లె డినర్జన్ రావు



వాజేడు ఏప్రిల్ 8 మేజర్ న్యూస్ సూర్య; ములుగు జిల్లా వాజేడు మండల నూతన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బుల్లె డెనార్జున రావు ను తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ప్రకటించింది. తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి భద్రాచలం నియోజకవర్గంలోని మండల అధ్యక్షుల ను నియమించగా వాజేడు మండలానికి జగన్నాధపురం గ్రామానికి చెందిన బొల్లె డెనార్జునరావును ప్రకటించడంతో మండల ప్రజలు, ప్రజా, ప్రతినిధులు కార్యకర్తలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం

మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్ 08,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని క్రిష్ణ కాలనీ, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఐ ఎన్ టీఎస్ ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్) ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్!! భూక్య మురళి నాయక్ ప్రారంభించారు ఐ ఎన్ టీఎస్ ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్)ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు మొబైల్ టాబ్స్ స్మార్ట్ వాచెస్ పౌచెస్ ని 139 మంది విద్యార్థులకు ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో కలిగి ఉండి మంచి విద్యను అభ్యసించి జీవితంలో ఒక గోల్ ఎంచుకొని ఆ మార్గంలో నడిచి కనిపెంచిన తల్లిదండ్రులను గొప్ప పేరు ప్రతిష్టలను తీసుకురావాలని అహంశక్తుల కృషిచేసి నిత్యం చదువు పైన శ్రద్ధ చూపి వారి యొక్క జీవిత గమ్యాలను జీవిత లక్ష్యాలను చేరుకొని సమాజంలో మంచి పేరును రూపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు అలాగే తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రోత్సహించి వారి వారి ఇష్టాలని అంగీకరించి వారిని సక్రమమైన దారిలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచించారు సమాజంలో ఎలాంటి గౌరవం మర్యాదలు పొందాలన్నా అదొక



చదువుతోటి మాత్రమే సాధ్యమని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం విద్యార్థులు తదితరులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# కోటగుళ్లలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ పూజలు



గణపురం ఏప్రిల్08 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో సోమవారం సోమవతి అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ ఆయనను సాధారంగా ఆహ్వానించి అభిషేకం అర్చన నిర్వహించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన కుమారస్వామి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ని ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా నాయకులు దళిత రత్న వడ్డూరి కుమారస్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి వరంగల్ పార్లమెంటు ఎన్నికల ఇన్చార్జిగా నియామకమైనందుకు శుభాకాంక్షలు తెలిపారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు, ప్రముఖులు



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని కమ్మపల్లి గ్రామంలో ఇటీవల తెలంగాణా జె ఏసీ ఉద్యమకారుడు, లెక్చరర్ సాంబరాతి మల్లేశం సతీమణి మమత అనారోగ్యం తో మృతి చెందింది. ఈ విషయం తెలిసి గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ఆయన స్వగృహంలో మల్లేశం ను సోమవారం పరామర్శించారు. కీ.శే. మమత చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జెడ్పిటీసీ కోమాండ్ల విజయగోపాల్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ వల్లుబెల్లి రంగారెడ్డి, పంజాల రాందాస్ గౌడ్,ముత్యాల నవీన్ గౌడ్,సాం బరాతి శ్రీనివాస్,సాం బరాతి రాజు,సాంబరాతి రవి, సౌడారపు ఈశ్వరయ్య, పుట్టపాక మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీప్ పై తహశీల్దార్లకు సూచనలు చేసిన ఆర్డీవో

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్08,(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో డిఎస్ వెంకన్న, ఏసిపి భీమ్ శర్మ నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దార్లతో సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో( స్వీప్) సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం అలాగే ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ఇతరత్రా తగు సూచనలు చేశారు.ఎన్నికల సమయంలో వారు నిర్వహించవలసిన విధులపై సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్లు వెంకటేశ్వ ర్లు,ఎలక్షన్ డీటీ



రాజేష్,వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు







# శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

జనగామ అర్బన్ ఏప్రిల్ 08, మేజర్ న్యూస్: పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే నిరుద్యోగ యువత ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కోరారు. సోమవారం ధర్మకంచలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ నిరుద్యోగ యువతకు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరైనారు. 86 మంది దరఖాస్తు చేసుకోగా మూడు నెలల కాల పరిధి శిక్షణ కార్యక్రమాలకు 55 మంది హాజరైనట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి దయానందరాణి కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ శిక్షణ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్






మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ లో గ్రూప్-1, ఆగస్టులో గ్రూప్ -2 పరీక్షలతో పాటు ఉపాధ్యాయ పరీక్ష లు ఉన్నందున పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న షెడ్యూల్ కులాల యువత అభ్యున్నతికి ఆర్థికంగా చేయూత అందివ్వాలని గొప్ప ఉద్దేశంతో భోజన వసతి తో కూడిన శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు వివరించారు. కార్యక్రమాలను ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాటు చేసినందున సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక ఇతరత్రా బ్యాంకు, స్టాఫ్ సెలక్షన్, బి హెచ్ ఈ ఎల్, ఎన్టిపిసి, కోల్, వంటి ప్రముఖ సంస్థలలో ఉద్యోగాల కొరకు శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు . విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటూ, ఆత్మ ధైర్యంతో, ఆశాభావంతో, పోటీ తత్వాన్ని అలవర్చుకొని శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. ఆన్లైన్లో కూడా పోటీ పరీక్షలకు సంబంధించి అత్యంత విలువైన విజ్ఞానాన్ని అందించే వీడియోస్ లభ్యమవుతున్నాయని, విద్యార్థులు గమనించి ప్రతిక్షణం విలువైనదిగా గ్రహిస్తూ, నిరంతరం తప్పిస్తూ ఇష్టతతో కోరుకున్న రంగంలో ఉద్యోగం పొందాలన్నారు. ప్రతివారం యువత పొందిన శిక్షణపై అధ్యాపకులు పరీక్షలు నిర్వహిస్తున్నందున శ్రద్ధ వహించాలన్నారు. రోజువారి దినపత్రికలు అధ్యయనం చేయాలని కరెంట్ అఫైర్స్ పై దృష్టి పెట్టాలన్నారు. నిరంతరం తపిస్తే గెలుపు మీదే అవుతుందన్నారు. శిక్షణ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి అధ్యాపకులు, నిర్వాహకులు కవిత, సి.హెచ్. రామనర్సయ్య, ఆర్. అనిల్, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంటుకు మిషన్ అందజేసిన చిత్తరంజన్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 08,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామంలో తాగునీటి సమస్య ఉందని గ్రహించిన గ్రామ వాస్తవ్యులు దాత ఇనుగాల చిత్తరంజన్ రెడ్డి ముందుకు వచ్చి గతంలో మూతబడి ఉన్న వాటర్ ప్లాంటు కు మిషన్ అందజేశారు.ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ పున:ప్రారంభ కార్యక్రమానికి చిత్తరంజన్ రెడ్డి సోదరుడు ఇనుగాల జవహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్లాంటును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వాటర్ ప్లాంటును మూసివేయడంతో గ్రామస్తులకు తాగు నీటి సమస్య ఏర్పడింది. ప్రస్తుతం ఎండ తీవ్రత పెరగడంతో సమస్య మరింత జఠిలంగా మారింది. సమస్యను గ్రహించిన తన సోదరుడు గ్రామ ప్రజలకు తాగు నీరు అందించాలనే తపనతో తనవంతు సహకరంగా వాటర్ ప్లాంటుకు మిషన్ అందజేయడం జరిగిందన్నారు.

దీనిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుందూరు వెంకటరెడ్డి,ఇనుగాల నర్సింహ రెడ్డి, గాండ్ల మల్లికార్జున్ మాదారపు హరినాథ్, కనకం రమేష్, గద్దె అనిల్, భాస్కర్, ఎల్లయ్య, భాస్కుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు సుఖ సంతోషాలతో, ఆనందంగా ఉండాలి

### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

భూపాలపల్లి టౌన్ ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. జిల్లా ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈ వసంత ఋతువు అందరి జీవితాలలో నవవసంతం నింపాలన్నారు. ఉగాధి నుంచి కొత్త సంవత్సరం ప్రారంభం అవుతుందని, చేపట్టిన ప్రతి పనిలో విజయం కలిగి అందరి ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తెలుగువారి పండుగలన్ని చాలా గొప్పగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో ప్రత్యేకమని అన్నారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగతోనే తెలుగు సంవత్సరం ప్రారంభం అవుతుందని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని అన్నారు. ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, అభివృద్ధిలో మన జిల్లా ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

## గత ప్రభుత్వం నిర్లక్ష్యంవల్లే

# మేడిగడ్డ కుంగుబాటు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 08 మేజర్ న్యూస్: లక్ష కోట్లతో నిర్మాణం చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండె కాయ లాంటి మేడిగడ్డ బ్యారేజీ గత ప్రభుత్వ తప్పిదం వల్లే ప్రాజెక్టు కుంగిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. సోమవారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ ని సోమవారం సిపిఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, కేంద్ర కమిటీ సభ్యుడు గొల్లపల్లి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ రాష్ట్ర బృందం మేడిగడ్డను సందర్శించారు. మేడిగడ్డ బ్యారేజ్ కి ఉదయం 11 గంటలకు చేరుకొని బ్యారేజి లోని కృంగిన 19,20,21 పిల్లర్ల ను పరిశీలించారు. అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన కాలేశ్వరం ప్రాజెక్టులో భాగమైన వేడిగడ్డ కృంగిపోవడంతో లక్ష కోట్ల ప్రజాధనాన్ని నీళ్లపాలు చేశారని మండిపడ్డారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ కలల ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకునే కాలేశ్వరం ప్రాజెక్టు ఇంత తక్కువ కాలంలోనే కృంగిపోవడం అత్యంత దారుణమని పేర్కొన్నారు. ప్రాజెక్టు డిజైన్ లోపమా నిర్మాణ లోపమా నిపుణులు కమిటీ తేల్చాలని అన్నారు. మేడిగడ్డ కాలేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణ బాధ్యులైన ఎల్ ఎన్ టి సంస్థ లేదా గత ప్రభుత్వం అవినీతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

**లక్ష కోట్ల ప్రజాధనం నీళ్ల పాలు**

**మేడిగడ్డ కుంగడంపై సిట్టింగ్ జడ్జితో**

**న్యాయ విచారణ జరిపించాలి**

**బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించండి**

**రైతులతో రాజకీయాలు చేయొద్దు**

**తక్షణ చర్యలు చేపట్టి రైతులకు సాగు,తా గునీరు అందించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య**

**మేడిగడ్డ బ్యారేజ్ ని సందర్శించిన సిపిఎం బృందం**

గత ప్రభుత్వాల బాధ్యత రహితం వల్లనే ఈ సంఘటన చోటు చేసుకుందని, ప్రజల డబ్బు కాబట్టి ఇంత పెద్ద ప్రాజెక్టు కట్టే ముందు అఖిలపక్షం, నిపుణులతో కమిటీ వేసి నిర్మాణం చేపట్టవలసి ఉండేది. కెసిఆర్ చరిత్ర సృష్టించడం కోసం చేసిన తప్పిదం వల్ల ప్రజాధనం వృధా అయిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం బాధ్యతయుతంగా వ్యవహరించాలని బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుతం రాష్ట్రంలో నీటి కరువు మొదలవు తుందని వెంటనే రైతులను తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సాగు నీటి ప్రాజెక్ట్ లో నే అత్యధిక ఖర్చు చేసిన ప్రాజెక్టు కాలేశ్వరం ప్రాజెక్టు అని, మేడిగడ్డ కుంగిపోవడం పై న్యాయ విచారణ చేసి బాధితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టును కొనసా గించాలా లేదా తర్వాత ఆలోచించండి కానీ ప్రస్తుతం రైతులతో రాజకీయాలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణ చర్యలు మరమ్మత్తులు చేపట్టి రైతులకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సీపీఎం పార్టీ పట్టణ అధ్యక్షులు వెలిశెట్టి రాజయ్య ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలేం రాజేందర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం చిన్న రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్, ఆకుదారి రమేష్, ఆత్కూరి శ్రీధర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.







## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు**

డోర్నకల్ ఏప్రిల్ 08:మేజర్ న్యూస్ (సూర్య): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకో వాలని డోర్నకల్ సిఐ ఉపేందర్ రావు అన్నారు.మండలంలోని గోల్లచర్ల, కస్నాతండా,దుబ్బతండా,చాంప్లతండా గ్రామల్లో తెలంగాణ పోలీస్, కేంద్ర సిఆర్పిఎఫ్ బలగాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలతో మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్ కవాతు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో సామాన్య ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ ఎస్ఐ సంతోష్ సిఆర్పిఎఫ్ బలగాలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రవి చందర్ పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు



**యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్**

మంగపేట, ఏప్రిల్ 8, సూర్య(మేజర్ న్యూస్):యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రవి చందర్ పై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకునేది లేదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో మురుకుట్ల నరేందర్ హాజరై మాట్లాడుతూ జీవంత రావు పల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం గూర్చి ఎన్ని సార్లు ఫోన్ చేసిన స్పందించని ములుగు ఏరియ సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్ మొదట అణిచిత వ్యాఖ్యలు చేసి రవి చందర్ ని రెచ్చగొట్టి నిర్లక్ష్యంగా వ్యవరించడం పోగా రవిచందర్ మాట్లాడిన మాటలను రికార్డ్ చేసి కావాలని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని అన్నారు.

వెంటనే ములుగు ఏరియ సూపర్డెంట్ డాక్టర్ జగదీశ్ పైన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులచే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అమ్మ లేని అనాథగా రేపటి సమాజం

**-ఆడ శిశువుగా నిర్ధారణ అయితే**

**-ఎక్కడ అబార్షన్లు?**

**-వైద్యవృత్తికే మచ్చ తెస్తున్న కొన్ని స్కానింగ్ కేంద్రాలు, ప్రయివేటు ఆసుపత్రులు**

**-మంటగలుస్తున్న మానవత్వం**

కురవి,ఏప్రిల్ 8,మేజర్ న్యూస్(సూర్య): నాగరికత పెరిగిన నేటి సమాజంలో ఆడపిల్లపై తరగని వివక్ష నెలకొంది.ఆర్ ఎంపి లే సూత్రధారులు గా జోరుగా జెండర్ బయాస్ చేస్తున్నారు. ఆడపిల్లగా నిర్ధారణ అయితే అన్నీ తామే చూసుకుంటామని, ముందే బేరం కుదుర్చుకుని కానిచ్చేస్తున్నారు.కొంత మంది వైద్యులు, స్కానింగ్ నిర్వాహకులు కాసుల కోసం కక్కుర్తి పడి పసిమొగ్గలను కడుపులోచిదిమేస్తున్నారు. ఎదుగుదల లేదనే వంకతో కాలగర్భంలో కలిపేస్తున్నారు. నిభందనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేపడుతున్నారు.నేడు ఆడపిల్ల ను వద్దనుకుంటే రేపటి సమాజం అమ్మ లేని అనాథే అవుతుందని మార్గదర్శనం చేయాల్సిన వైద్యశాఖ మిన్నకుండి పోయింది.సాధారణ ప్రసవాలు చేయకుండా శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. లింగనిర్ధాణలో రేడియాలజిస్టులదే కీలకపాత్ర గా కొనసాగుతుంది.వైద్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇటువంటి దళారుల ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.మూడేళ్ళవరకు జైలు శిక్ష పడే అవకాశమున్న యధేచ్ఛగా దందా కొనసాగిస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు నెలవు కురవి మండలం ఆర్ ఎం పి లే సూత్రధారులుగా సాగుతున్న దందా మారు మూల గ్రామాలు, తండాల్లో అడ్డా.. ఘటనలు పునరావృతం. గర్భస్థ శిశువులకులింగ నిర్ధారణ అనేది చట్ట విరుద్ధమని తెలిసినా కొందరు వైద్యులే ఘాతుకానికి తెగిస్తు న్నారు.అబార్షన్లు వికటించి తల్లి మరణించిన వారి అంగీకారం తో చేశామనేకంటే, శిశువు ఎదుగుదల లేదంటూ కుంటి సాకులు చెబుతూ తమ పనులు తాము కానిచ్చేస్తున్నారు.ఎంతటి కఠిన చర్యలు తీసుకున్న ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయి. తాజాగా కురవి మండలం లో వెలుగు చూసిన ఘటన దీనికి నిదర్శనం.కురవి మండలం పిల్లిగుండ్ల తండాలో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న ముఠా అరెస్టు. ఆరుగురి పై కేసు నమోదు వివరాలు వెల్లడించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న ముఠా గుట్టురట్టు అయ్యింది.చీకటి దందా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నమ్మదగిన సమాచారం మేరకు ఏప్రిల్ 7 ఆదివారం కురవి మండలంలోని తాట్యాతండా గ్రామపంచాయతీ పరిదిలోని పిల్లిగుంట్ల తండాలో లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తున్నట్లు కురవి ఎస్ఐ గోపికి విశ్వసనీయ సమాచారం రావడం తో వెంటనే మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఆదేశాల మేరకు కురవి ఎస్ఐ గోపి మరియు సిబ్బందితో పాటు,డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్, మహబూబాబాద్, స్థానిక పి హెచ్ సి వైద్యురాలు డా: బి. స్రవంతిల సహకారంతో రంగంలోకి దిగి పిల్లిగుండ్ల తండ గ్రామంలోని భూక్య శివ ఇంటి వద్ద గర్భిణీ స్త్రీలకు లింగ నిర్ధారణ పరిక్షలు నిర్వహిస్తున్న ఖమ్మం కు చెందిన సంపేట అశోక్ (టెక్నీషియన్),పులి వీరభద్రం (హాస్పిటల్ మేనేజ్మెంట్),పిట్టల మహేందర్ (టెక్నీషియన్), వెంకటేశ్వర్లు,ధరావత్ విక్రం (ఆర్ఎంపీ), కురవి మండలం లిని తిర్లపురం గ్రామానికి చెందిన కత్తి యుగేందర్ (ఆర్ఎంపీ),భూక్య శివ,పిల్లిగుండ్లతండా, కురవి మండలం చెందిన వీరు తాట్యాతండా గ్రామంలో ముఠాగా ఏర్పడి పిల్లిగుండ్ల తండాలోని భూక్య శివ ఇంటిలో



ఎవరికీ తెలవకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారు. సమాచారం అందుకున్న కురవి ఎస్సై గోపి తన సిబ్బందితో చాక చక్యంగా దాడి నిర్వహించి ముఠాలోని నలుగురు సభ్యులతో పాటు లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ మిషన్, నాలుగు సెల్ ఫోన్ లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు ఆర్ఎంపీ డాక్టర్ లు అయిన ధరావత్ విక్రం మరియు కత్తి యుగందర్ లు పరారిలో ఉన్నారు. డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్ మహబూబాబాద్ ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ రూరల్ సి ఐ పి సర్వయ్య, కురవి ఎస్సై బైరు గోపిలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా సిఐ సర్వయ్య మాట్లాడుతూ ఇటువంటి ఘటనలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. గతంలో వీరి మీద ఖమ్మం మరియు సూర్యాపేట జిల్లాలో కూడా ఈ తరహా కేసులు నమోదు అయ్యాయని సిఐ సర్వయ్య తెలిపారు. ఇట్టి కేసులో చాకచక్యముగా వ్యవహరించిన అధికారులను మరియు సిబ్బందిని జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, సుదీర్ రాంనాద్ కేకన్ అభినందిచారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఆర్డీవో వెంకన్న




స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 08,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్డీవో డిఎస్ వెంకన్న సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూఎండలు మండిపోతున్న దృష్ట్యాతహసిల్దార్ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి వేసవి తాపం నుంచి కొంత ఉపశమనం పొందేలా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల తేదీ చలివేంద్ర మును వినియోగించుకునే ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకొని కచ్చితంగా ఓటు వేయుట కొరకు చలివేంద్రంపై ఎన్నికల తేదీ రాయబడిన ఫ్లెక్సీని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ చలి వేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్,ఎన్నికల డిటి రాజేష్, ఆర్ఐ కు అర్జున్,రవీందర్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్




పరకాల, ఏప్రిల్ 08, సూర్య న్యూస్: పరకాల పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం పరకాల మున్సిపల్ కమషనర్ నర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా వేసవి కాలం దృష్ట్యా పరకాల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానికులు, ప్రజలు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గంజి వెంకట్ రెడ్డి , జవాన్ మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ పాఠశాలలో ఉగాది వేడుకలు




గణపురం ఏప్రిల్ 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు క్రోధి నామ (తెలుగు నూతన సంవత్సరం) సంవత్సర వేడుకలు జరుపుకున్నారు ఉగాది చరిత్ర, ప్రాముఖ్యతను కరస్పాండెంట్ భానుచందర్ వివరించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని, విశ్వాసం కలిగి ఉండాలని అన్నారు. మండల ప్రజలకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు, శ్రేయోభిలాషులందరికీ తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాఠశాల అభివృద్ధిలో అమ్మ ఆదర్శ కమిటీలదే కీలక పాత్ర

## వేసవి బడుల్లో మౌలిక సదుపాయాల కల్పన

ఖానాపూర్ ఏప్రిల్ 08, సూర్య న్యూస్: పాఠశాల్లో మౌలిక సదుపాయల కల్పన లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలదే కీలక పాత్ర అని ఎంఈఓ రత్నమాల అన్నారు. సోమవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో ఎంఎన్ఓ చరణ్ సింగ్, ఏపీఎం సుధాకర్ , ఏఈ శోభన్ లతో కలిసి హెచ్ఎం, చైర్పర్సన్ లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి చరణ్ సింగ్ మాట్లాడుతూ పాఠశాల నిర్వహణతో పాటు విద్యాభివృద్ధిలో అమ్మ కమిటీలదే పూర్తి భాద్యత అన్నారు. వివో అధ్యక్షురాలు చైర్పర్సన్ వ్యవహరించడం తో గ్రామంలోని మహిళా సాధికారత తో పాటు విద్యా సాధికారతా రెండు నెరవేరుతాయని అన్నారు. పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వివో కమిటీల ఆద్వర్యంలో ఏర్పాటు చేసుకొని ప్రతి పాఠశాలను బాగు పర్చే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ నూతన విధానంని ఏర్పాటు చేసిందన్నారు.అటు పిమ్మట ఏపీఎం సుధాకర్ మాట్లాడుతూ ఖానాపూర్ మండల విద్యాభివృద్ధికి తమ మండల సమాఖ్య తరపున అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. ఏఈ శోభన్ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు కంపోనెంట్ వారిగా కేటాయించిన నిధుల వివరాలు వారికి తెలియజేశారు. అమ్మ కమిటీ తీర్మానం ప్రకారం ఎస్టిమేషన్ చేసుకొని వివరాలు సాధ్యమైనంత త్వరగా అందించాలని తెలిపారు. సాధ్యమైనంత త్వరగా అకౌంట్ ప్రక్రియ పూర్తి



చేసి వెంటనే కార్యాలయంలో నివేదించాలని, ఈ వేసవిలోనే అన్ని రకాల పనులు పూర్తి చేసేలా కమిటీ చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్ఎం లు , చైర్పర్సన్ లు , సెర్ప్ సీసీ లు ఫాల్గొన్నారు.


గూడూరు మండల ప్రజలకు,
అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,
మిత్రులకు,శ్రేయోభిలాషులకు
ఉగాది ,రంజాన్
శుభాకాంక్షలు
బోడ ఎల్లయ్య
దళిత రత్న
గూడూరు మండల టి.ఆర్ .ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు
దళిత రత్న,యం,ఆర్,పి,ఎస్,మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి


వాజేడు మండల ప్రజలకు
ఉగాది
శుభాకాంక్షలు
బొల్లె డెనార్జున రావు
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు
వాజేడు మండలం


చెన్నారావుపేట మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు,
నాయకులకు, కార్యకర్తలకు, సొసైటీ పాలక వర్గ సభ్యులకు,
రైతు మిత్రులకు, శ్రేయోభిలాషులకు
శ్రీ క్రోధినామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
ముద్దసాని సత్యనారాయణరెడ్డి
సొసైటీ చైర్మన్, చెన్నారావుపేట
చింతకింది వంశీ
సొసైటీ వైస్ చైర్మన్, చెన్నారావుపేట
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం
గ్రా॥ & మం॥ చెన్నారావుపేట, జి॥ వరంగల్.